17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
సోమవారం | 17 జూన్ 2024 | పేజీలు 9

అనంతపురానికి చేరుకున్న

# కార్గిల్ విజయ్‌దివస్ ఆర్మీ బైక్ యాత్ర

## ఘనంగా స్వాగతం పలికిన అధికారులు, మాజీ సైనికులు, ఎన్ సీ సీ స్టూడెంట్స్




అనంతపురము, మేజర్ న్యూస్:

కార్గిల్ విజయ్ దివస్ రజత్ జయంతి మహెూత్సవ్ -2024 ఉత్సవాలలో భాగంగా ఇండియన్ ఆర్మీ ఆర్టిల్లరీ విభాగం డైరెక్టర్ జనరల్ ఆధ్వర్యంలో దేశం నలుమూలల నుండి ఆర్మీ అధికారులు చేపట్టిన పాన్ ఇండియా మోటర్ సైకిల్ దక్షిణ ప్రాంత యాత్ర ధనుష్కోడి నుండి బెంగళూరు మీదుగా ఆదివారం సాయంత్రం అనంతపురం జిల్లా కు చేరుకోగా..జిల్లా యంత్రాంగం తరపున అడిషనల్ ఎస్పీ విజయ భాస్కర్ రెడ్డి, జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి. తిమ్మప్ప, టౌన్ డీఎస్పీ ప్రతాప్ కుమార్, మాజీ సైనికులు, ఎన్‌సీసీ విదార్థులు, అధికారులు పీటీసీ స్టేడియం వద్ద ఘనంగా స్వాగతం పలికి..ఆర్మీ మోటార్ సైకిల్ యాత్ర చేస్తున్న ఆర్మీ జవానులపై పూల జల్లు కురిపించి భారత్ మాతాకు జై అనే నినాదాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా, అనంతపురము జిల్లా నుండి కార్గిల్

మిగతా 4లో




**ఎన్నికల ఫలితాలు వెలువడి రెండు వారాలు కూడా పూర్తీ కాలేదు. ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు నాల్గవ సారి పదవీ బాధ్యతలు ఇప్పుడిప్పుడే చేపట్టారు. గత ఐదేళ్ల నుంచి అధికారమనే మదంతో అడ్డగోలుగా అధికారాన్ని ఉపయోగించుకుని అక్రమాలకు, భూదందాలకు పాల్పడిన కొందరు కౌన్సిలర్లలో ఆందోళన మొదలైంది. తాము ఐదేళ్లలో చేసిన పాపాల చిట్టాను వెలికితీసి ఎక్కడ ఇబ్బందులకు గురిచేస్తారోనన్న భయం ఆ కౌన్సిలర్లలో లేకపోలేదు.**

n ధర్మవరం మేజర్ న్యూస్ -

# ధర్మవరంలో వైసీపీ కౌన్సిలర్ల విలవిల

**అధికారం కోల్పోవడంతో.... అక్రమాలు, దౌర్జన్యాలు చేసినట్లు ఆరోపణలున్న కౌన్సిలర్లలో దడ**

## అధికార పార్టీ గొడుగుకిందకు పోయేందుకు యత్నాలు

ప్రతిపక్షంలో ఉండి కష్టాలు కొని తెచ్చుకునేబదులు అధికారం వైపు అడుగులు వేస్తే ఎలా ఉంటుందన్న ఆలోచనలో పడినట్టు కొందరి కౌన్సిలర్ల ద్వారానే తెలుస్తోంది. చివరికి అధికారం లేకపోతే తమ సినిమా క్లోజ్ అవుతుందన్న నిశ్చయానికి వచ్చినట్లుంది. అధికారం కోల్పోయి ఇప్పటికి 12 రోజులు తిరగక ముందే నీటిలో నుంచి బయటకు పడ్డ చేపపిల్లలా విలవిల లాడిపోతున్నారు. దీనంతటికి కారణం ఐదేళ్లలో తాము సాగించిన సేటిల్మెంట్లు, భూ కబ్జాలు,దౌర్జన్యాలు, దాడులు, అప్పటి ప్రతిపక్ష పార్టీలనాయకులపై అక్రమ కేసులు ఎక్కడ తమ మెడకు చుట్టుకుంటాయోనన్న భయం కొందరిని అనువనువునా వేధిస్తోంది. అందుకే ఎన్డీఏ కూటమిలోని మూడు పార్టీల్లో ఏదో ఒక పార్టీలోకి చేరి బయట పడాలని సిద్ధమవుతుండటం గమనార్హం. ధర్మవరం మున్సిపాలిటీలో 40 మంది కౌన్సిలర్లు ఉండగా ఇప్పటికే సగానికి పైగా కౌన్సిలర్లు తమకు తెలిసిన కొందరు అధికార పార్టీ

02

వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా

# సత్యకుమార్ బాధ్యతలు స్వీకరణ

**వైసీపీ పాలనలోని అక్రమాలను వెలికి తీస్తాం**

## ఎన్డీఏ పాలనలో అభివృద్ధి ఎలా ఉంటుందో చేసి చూపిస్తాం

- క్యాన్సర్ రహిత ఆంధ్ర ప్రదేశ్ దిశగా తీసుకొస్తాం
- మంత్రి సత్య కుమార్



ధర్మవరం మేజర్ న్యూస్ :

ఎన్డీఏ పాలనలో అభివృద్ధి ఎలా ఉంటుందో చేసి చూపిస్తామని వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ వైద్య విద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం అమరావతి లోని తన చాంబర్లో మంత్రిగా కుటుంబ సభ్యులతో కలిసి బాధ్యతలు తీసుకున్నారు. వేద పండితుల ఆశీర్వచనాలు తీసుకున్నారు.

04 పేజీలో



డీఎస్సీ అభ్యర్థులకు

# ఉచిత కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తాం

## విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తాం : ఎమ్మెల్యే అమిలినేని

శెట్టూరు, మేజర్ న్యూస్ : కళ్యాణదుర్గం పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రజావేదిక వద్ద ఆదివారం నియోజకవర్గంలో ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబును కలసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అమిలినేని మాట్లాడుతూ ఇప్పటికే మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయన చెప్పిన విధంగానే మొదటి సంతకం మెగా డీఎస్సీ పై చేయడం శుభసూచికమని, డీఎస్సీ కోసం ఎదురు చూస్తున్న ఉద్యోగార్థుల కోసం కళ్యాణదుర్గం నియోజకవర్గ కేంద్రంలో మంచి నిష్ణాతులైన అధ్యాపాకులతో ఉచిత కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తామని, అందుకు ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు

మిగతా 2లో

అనంత నగర

# మేయర్ మహమ్మద్ వసీంకు అరుదైన అవకాశం

## 21న రష్యాలో జరిగే బ్రిక్స్ దేశాల మేయర్ల సదస్సుకు ఆహ్వానం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :

ఆంధ్రప్రదేశ్ లోని అనంతపురం నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం కు అరుదైన అవకాశం లభించింది. ఈనెల 21వ తేదీన రష్యాలోని జరిగే వివిధ దేశాలకు సంబంధించిన మేయర్లతో జరిగే సదస్సుకు బ్రిక్స్ దేశాల అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే సదస్సుకు కజాన్ మేయర్ నుంచి అనంతపురం మేయర్ కు ఆహ్వానం అందింది. ఈ సమావేశంలో వివిధ దేశాలకు చెందిన 50 మందికి పైగా మేయర్లు హాజరవుతున్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి కేవలం అనంతపురం నగర మేయర్ కు మాత్రమే ఈ సదస్సులో పాల్గొనడానికి అక్కడి నుంచి ఆహ్వానం అందింది. రాను పోను ప్రయాణంతో పాటు అక్కడ బస చేయడానికి ఇతర అన్ని సౌకర్యాలను రష్యా ప్రభుత్వమే

మిగతా 3లో

# ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీం పర్యటన నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు చేపట్టాలి

## జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్



అనంతపురం, మేజర్ న్యూస్ : జిల్లాలో ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీం పర్యటన నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం సాయంత్రం క్యాంప్ కార్యాలయంలో ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీం (ఐఎంసిటి) పర్యటన నేపథ్యంలో సంబంధిత అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 18వ తేదీ నుంచి 21వ తేదీ వరకు ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీం పర్యటించనుందన్నారు. 2023-24 రబీ సీజన్లో నష్టపోయిన పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించనున్నారని, ఇందుకోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. అలాగే రాష్ట్ర స్థాయి సమావేశం కూడా ఇక్కడే నిర్వహించడం జరగుతుంది కాబట్టి దీనికి సంబంధించిన అన్ని రకాల నోట్స్ సిద్ధం చేయాలని, పంట నష్టపోయిన ఫోటో ఎగ్జిబిషన్ నిర్వహించడం జరగుతుంది కాబట్టి వాటిని కూడా ఏర్పాటు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, డిపిఎం ఆనంద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, పబ్లిక్ హెల్త్ సతీష్ రెడ్డి, తహసీల్దార్ శివరామిరెడ్డి, ఏడిఏలు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పెద్దన్న ఇంట్లో శుభకార్యం..

### పెద్ద సంఖ్యలో హాజరైన వివిధ రాజకీయ పార్టీ నాయకులు ప్రజాసంఘాల నేతలు..



కూడేరు, మేజర్ న్యూస్ : వికలాం గుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు పెద్దన్న ఇంట్లో శుభకార్యం అట్టహాసంగా జరిగింది. కూడేరు మండల పరిధిలోని ముద్దులాపురం పెద్దన్న స్వగృహం లో తన కుమార్తె ఓని ఫంక్షన్ కార్యక్రమాన్ని బంధుమిత్ర శ్రేయోభిలాషుల నడుమ నిర్వహించారు. వికలాంగుల హక్కుల కోసం రాష్ట్రస్థాయిలో ఉద్యమాలు నిర్మించిన పెద్దన్న ఇంటిలో కార్యక్రమం కావడంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ రాజకీయ పార్టీ నాయకులు, పలు ప్రజా, కుల, గిరిజన దళిత సంఘాల నేతలు, అధికారులు అనాధికారులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మాయిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ని సార్ రాజు, రేకులకుంట రామాంజనేయులు, మహిళ అధ్యక్షురాలు స్వతంత్ర కుమారి, విహెచ్పిఎస్ జిల్లా నాయకులు ఎంఆర్పిఎస్ మండల నాయకులు కమ్మూరు వన్నూరప్ప, ఈశ్వరయ్య, శ్రీరాములు, అంజి, సిద్ధప్ప, జగ్గప్ప, ఉమా మహేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శివరాంపేట ఆంజనేయులు, వీహెచ్పీఎస్ జిల్లా నాయకులు కలగళ్ల ముత్యాలు, సిపిఐ మహిళ జిల్లా నాయకురాలు పార్వతి ప్రసాద్, పాత్రికేయులు బిజెపి ఎర్రి స్వామి, సి ఎర్రి స్వామి, పరమేష్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రైలు కిందపడి వృద్ధురాలు ఆత్మహత్య



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్** : నగర శివారులోని ప్రసన్నాయపల్లి జంగాలపల్లి రైల్వేస్టేషన్లో మధ్యలో రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న గుర్తుతెలియని వృద్ధురాలు సంఘటన చోటుచేసుకుంది. దీంతో స్థానికులు రైల్వే పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలాన్ని రైల్వే పోలీసులు పరిశీలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు అనంత జిల్లాకు మంత్రి పయ్యావుల కేశవ్ రాక...

### భారీ ఏర్పాట్లు చేస్తున్న టిడిపి ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, రాయల్ మురళి



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** : రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారి పయ్యావుల కేశవ్ అనంతపురం జిల్లాకు విచ్చేయనున్నారు. మంత్రి పయ్యావుల కేశవ్ కు భారీ స్వాగతం పలికేందుకు గుత్తి సమీపంలోని బాట్లో సుంకలమ్మ దేవాలయం వద్ద నుంచి జాతీయ రహదారి 44 పొడుగున అనంతపురం బళ్లారి బైపాస్ వరకు స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, ఇతర తెలుగుదేశం నాయకులు స్వాగత ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. జాతీయ రహదారి పొడుగున ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా ప్రజలకు ఇబ్బంది లేకుండా పయ్యావుల కేశవ్ కు స్వాగత ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు.

## భారీ స్థాయిలో పట్టుపడ్డ గోవా మద్యం

**విడపనకల్లు, మేజర్ న్యూస్** : విడపనకల్లు మండల కేంద్రంలోని కరకుముక్కల హావలిగి రహదారిలో శనివారం రాత్రి రెండు గంటల సమయంలో బొలెరో వాహనం నందు అరటిపండ్ల బాక్సు మధ్యలో గోవాకు చెందిన 80 బాక్సుల 2400మద్యం బాటిల్లను, బొలెరో వాహనాన్ని సీట్ చేసి అందులో ఉన్న వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ పంపియడం జరిగిందని నంద్యాల జిల్లా డోన్ పట్టణానికి చెందిన కృష్ణ గౌడ్ తెలియజేశారు.



# ధర్మవరంలో వైసీపీ కౌన్సిలర్ల విలవిల

▸▸ మొదటి పేజీ తరువాయి

నాయకుల ద్వారా రాయబారాలు నడుపుతున్నట్టు తెలుస్తోంది. తాజా మాజీ ఎమ్మెల్యే ఓటమి అనంతరం సామాజిక మధ్యమాల్లో విడుదల చేసిన వీడియోలో మాటలను విన్న వైసీపీ నాయకులకు మాత్రం దడపుట్టిస్తోంది.అధికారం కోల్పోగానే తన వద్దకు ఎవరు రావద్దని పేర్కొనడం ఆ పార్టీలోని నాయకులను క్రుంగ దీస్తోంది. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ఎన్డీఏ కూటమిలోని ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులందరూ గెలుపొంది క్లీన్ స్వీప్ సాధించారు. ఈ ఓటమి నుంచి కోల్కోక మునుపే కౌన్సిలర్లోని కొందరు అదికార పార్టీవైపుకు వెళ్లడానికి చూస్తుండటం జిల్లా రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు తెరలేపింది.

### అధికారం మాటున తప్పుచేసిన కౌన్సిలర్లలో ఆందోళన.....

ధర్మవరం మున్సిపాలిటీలో కొందరు కౌన్సిలర్లు అధికారంమాటున ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. అక్రమార్జనే పరమావధిగా ఎంచుకుని ఎదుటివారి తప్పుఒప్పులను చూడకుండా స్వార్థంగా ప్రవర్తించడం పలువురి ఆగ్రహానికి గురిచేస్తోంది. ఇద్దరి మద్య భూములు కానీ స్థలాలుకానీ డబ్బులు విషయంలో కానీ మనస్పర్థలు ఏర్పడినప్పుడు స్థానిక ప్రజాప్రతినిధిగా హుందాగా వ్యవహరించాల్సింది పోయి మనస్పర్థలను కాజుగా చూపి ఇద్దరికి దక్కకుండా ఆ సొమ్మునంత నొక్కేసిన పరిస్థితి కొందరి కౌన్సిలర్లలో నెలకొంది. ఓ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆ పదవిని స్వీకరించే వరకు పుట్టెడు ఆర్థిక కష్టాల్లో ఉన్నాడన్నది పట్టణ వాసులకు తెలిసిన విషయమే. కేవలం ఏడాదిపాటు ఆ పదవిలో ఉన్న ఆ సదరు కౌన్సిలర్ కోట్లకు అదిపతిగా మారాడు. ప్రస్తుతం అత్యంత విలాసవంతమైన భవనం కూడా నిర్మిస్తున్నారని తెలుస్తోంది. మరి కొందరికైతే నిబంధనలకు విరుద్ధంగా అక్రమ లే ఔట్లు వేసి ప్రభుత్వ ఆధాయానికి గండి కొడుతూ బారీ ఎత్తున సొమ్ము చేసుకున్న వారు లేకపోలేదు. ఇలాగే అక్రమ లే ఔట్ల ద్వారా కోట్లాది రూపాయిలు సంపాదించిన సదరు కౌన్సిలర్లు అందులో అప్పటి ప్రజాప్రతినిదికి పర్సెంటేజీ ప్రకారం చెల్లించే పరిస్థితి ఉండేది. దీంతో కొందరు కౌన్సిలర్లతోపాటు బయట నాయకులు ఎన్ని అక్రమాలు చేస్తున్న అప్పటి ప్రజాప్రతినిధి వారిని వెనుకేసుకుని రావడంవల్లే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత రావడంతో సార్వత్రిక ఎన్నికలలో అపజయం పాలు కావాల్సిన పరిస్థితి ఇక్కడ నెలకొంది. ఇలా దాదాపు 15 మంది కౌన్సిలర్లు సెటిల్మెంట్లు, దౌర్జన్యాలు, భూదందాలలో మితిమీరిన జోక్యం చేసుకుని కోట్లాది రుపాయిలు వెనుకేసుకొచ్చారనే విమర్శలు పట్టణ వ్యాప్తంగా వినిపిస్తున్నాయి. తాము చేసిన అక్రమాలు,అన్యాయాలు, సెటిల్మెంట్లు బయట పడి అటు ఆర్థికంగా ఇటు కేసుల పరంగా నలిగిపోవడం కంటే అధికారం పార్టీచెంతకు చేరితే మా తప్పులను ఎవరు ప్రశ్నించే వారు ఉండరన్న బావనలో ప్రయత్నాలు సాగిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికేకొందరు కౌన్సిలర్లు మీడియేటర్ల ద్వారా, మరికొందరు అదినాయకులనే కలిసే ప్రయత్నాల్లో ఉన్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం గెలుపొందిన సత్యకుమార్ కు మంత్రి పదవి రావడంతో బిజీగా ఉండటంతో అదే పరిస్థితిలో పరిటాలశ్రీరామ్ కూడా రాజదానిలో ఎక్కువ రోజులు ఉండటం వల్ల నేరుగా కలిసే అవకాశం దక్కడంలేదు. ఈ నెలాఖరిలోగా ఎలాగైనా అధినాయకులను ప్రసన్నం చేసుకోవాలని అన్ని విధాల ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్టు కొందరు కౌన్సిలర్లే బహిరంగంగా పేర్కొనడంవిశేషం.

### అంతిమ నిర్ణయం అధినాయకులదేనా?...

ధర్మవరం మున్సిపాలిటీలోకొందరు కౌన్సిలర్లు అధికారం కోల్పోవగానే ఎన్డీఏ వైపు మొగ్గు చూపుతున్నారన్నది ఆ వర్గాల ద్వారా తెలుస్తోంది. అయితే కొందరు కౌన్సిలర్లు చేస్తున్న అరాచకాలు భరించి పార్టీని ముందుకు తీసుకువచ్చామని అలాంటి వారిని తిరిగి పార్టీలోకి తీసుకుంటే పార్టీకి చెడ్డపేరు వస్తుందని ఎన్డీఏ కూటమిలోని టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తమ అధినాయకుల వద్ద పేర్కొంటున్నట్టు తెలుస్తోంది.

దీంతో అధినాయకులు కూడా కొందరు కౌన్సిలర్లను ఆహ్వానించేందుకు సిద్ధంగా లేరని తెలుస్తోంది. అయితే వివాద రహితులుగా ఉన్న కౌన్సిలర్లను మాత్రం అవసరం అనుకుంటే పార్టీలోకి తీసుకోవాలని తెలుస్తోంది. ఏది ఏమైనా ఎన్డీఏలోని మూడు పార్టీల అధినాయకులు స్థానిక వార్డు కార్యకర్తలు, నాయకుల అభిష్టంమేరకే పార్టీలోకి చేరికలు ఉంటాయని అంతర్గతంగా పేర్కొంటున్నట్లు తెలుస్తోం ది.అధికారాన్ని నిలబెట్టిన కార్యకర్తల అభిప్రాయం మేరకే నడుచుకుంటామని వారు స్పష్టం చేసినట్టు తెలుస్తోంది.



## ప్రభుత్వ ఆస్పత్రి వద్ద అన్నదానం

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** : నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేద ప్రజలకు ట్రస్ట్ చైర్పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి అన్నదానం చేశారు. ట్రస్ట్ సభ్యులు వాణిశ్రీ పుట్టినరోజు సందర్భంగా వారి కుటుంబ సభ్యుల సహకారంతో జ్యోతిర్మయి పుట్టినరోజు సందర్భంగా వారి స్నేహితులు తేజ మరియు మిత్రబృందం సహకారంతో అన్నసంతర్పణ కార్యక్రమం చేశామన్నారు. ఇవాళ దాదాపు 250 మందికి అన్నదాన చేయడము ఎంతో సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు చిరంజీవి నిర్విఘ్న, సౌదామణి, నల్లప్ప, రవికుమార్, జగన్నాథ్, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపిన కొనకొండ్ల రాజేష్



**కూడేరు, మేజర్ న్యూస్**: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షే మ వైద్య విద్య శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ కు అనంతపురం భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు, ఉరవకొండ నియోజకవర్గం ఇంచార్జ్ కొనకొండ్ల రాజేష్ శుభాకాంక్షలు తెలిపారు. అమరావతిలోని రాష్ట్ర సచివాల యం 5వ బ్లాక్ లో పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సత్య కుమార్ యాదవ్ కు కొనకొండ్ల రాజేష్ శుభాభినందనలు తెలియజేశారు. సమర్థవంతమైన నాయకత్వ లక్షణాలు కలిగిన సత్యకుమార్ యాదవ్ నేతృత్వంలో వైద్య ఆరోగ్యశాఖ మరింత అభివృద్ధి చెందుతుందని రాజేష్ పేర్కొన్నారు.

## గాయత్రి జయంతి సందర్భంగా 12 గంటల అఖండ గాయత్రి హోమం



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్** : గాయత్రి జయంతిని పురస్కరించుకొని అశోక్ నగర్ లోని హరిహర దేవాలయంలో ఈ దినం ఉదయం 6 గంటల నుండి సాయంకాలం 6:00 వరకు అఖండ గాయత్రి హోమాన్ని గాయత్రీ మంత్ర జపంతో ఘనంగా నిర్వహించారు దాదాపు 300 మంది గ్రూపులుగా విడిపోయి ఉదయం నుండి సాయంకాలం వరకు ఆలయ ప్రాంగణంలో హోమం నిర్వహించారు. మిత్రుడు విశ్వామిత్రుడు లోక శాంతి కొరకు లోక కళ్యాణం కొరకు గాయత్రి మంత్రాన్ని ఈరోజు సమాజానికి అందించాలని ఆ సందర్భంగా లోక కళ్యాణం కొరకు విశ్వశాంతి కొరకు విద్యార్థుల విద్యాభివృద్ధి కొరకు ఈ హోమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త అంబటి పనిరాజ్ సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ బొగ్గవరపు శ్రీధర్ ముగ్గురు సందీప్ కాశీ విశ్వనాథ్ శ్రీరాములు హరిహర దేవాలయ కోలాట బృందం సభ్యులు మహిళా మండలి సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఉచిత కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తాం

▸▸ మొదటి పేజీ తరువాయి

సహకరించాలన్నారు. ప్రతి ఒక్కరూ ఉన్నతంగా రాణించాలంటే అందుకు ముఖ్యంగా ఉపాధ్యాయులు ముందుంటారని, ఎక్కడా కూడా ఉపాధ్యాయులపై ఒత్తిడి, ఇబ్బందులు పెట్టకుండా చంద్రబాబు నాయుడు పాలన సాగిస్తారని, ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు మంచి విద్యను అందించి వారి ఉన్నతికి తోడ్పడాలని కోరారు. నియోజకవర్గం అభివృద్ధితో పాటు కళ్యాణదుర్గం మున్సిపాలిటీ కూడా రెండు, మూడేళ్లలో అభివృద్ధి చేసి చూపిస్తామని, బీటీపీ కాలువ పనులు కూడా ఆగష్టు మొదటి వారంలో ప్రారంభిస్తామన్నారు. కళ్యాణదుర్గం ప్రజలకు మంచి ఆహ్లాధకరమైన వాతావరణం ఉండేలా బళ్లారి రోడ్డులో నగరవనం అభివృద్ధి చేస్తామని చెప్పారు.



**ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులును మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసిన ఐటీడీపీ మండల అధ్యక్షుడు రవిచంద్ర**

**గుమ్మగట్ట, మేజర్ న్యూస్ :** రాయదుర్గం ఎమ్మెల్యేగా అఖండమైన మెజారిటీతో గెలుపొందిన ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తన స్వగృహంలో ఐటీడీపీ మండల అధ్యక్షులు రవిచంద్ర మర్యాదపూర్వకంగా కలిసి శాలువ కప్పి పులమాలతో సత్కరించడం జరిగింది. ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు రాయదుర్గం చరిత్రలోనే ఇంతటి భారీ ఘన విజయం సాధించడం చాలా శుభపరిణామం, అలాగే రాయదుర్గం నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయగల సత్తా ఉన్న నాయకుడు కాలవ శ్రీనివాసులు ఎన్నుకొన్న రాయదుర్గం ప్రజలందరికి మా ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

## మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజును సన్మానించిన జనసేన సీనియర్ నాయకుడు దంపెట్ల శివ...



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** మడకశిర శాసనసభ్యులుగా ఘన విజయం సాధించిన ఎమ్మెస్ రాజు ను జనసేన పార్టీ సీనియర్ నాయకులు దంపెట్ల శివ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదివారం అనంతపురం ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఆయన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు కు శాలువ కప్పి, గజమాలతో ఘనంగా సత్కరించారు. అంచలంచలుగా ఎదుగుతూ.. మడకశిర శాసనసభ్యులుగా విజయం సాధించిన ఎమ్మెస్ రాజు అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం విశేష కృషి చేస్తారని దంపెట్ల శివ పేర్కొన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు పెద్దిరాజు, మద్దెల చెరువు మల్లి, తరుణ్, కుమార్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ యువకుడికి
# ఎమ్మెల్యే దగ్గుపాటి భరోసా

**పోలియో వ్యాధితో రెండు కాళ్లు కోల్పోయిన పేద బ్రాహ్మణ కుటుంబానికి చెందిన వాసుదేవశాస్త్రి**

**ఉద్యోగం, పింఛన్ కావాలని దగ్గుపాటికి విజ్ఞప్తి**

**వెంటనే స్పందించిన ఎమ్మెల్యే దగ్గుపాటి**

అనంతపురం విద్య మేజర్ న్యూస్



నిస్సహాయ స్థితిలో ఉన్న పేద బ్రాహ్మణ కుటుంబానికి చెందిన యువకుడికి అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అండగా నిలబడ్డారు. అనంతపురం నగరంలోని పేద బ్రాహ్మణ కుటుంబానికి చెందిన వాసుదేవశాస్త్రి చిన్నతనంలోనే పోలియో కారణంగా రెండు కాళ్లు కోల్పోయాడు. చిన్నప్పుడే తండ్రి మరణించడంతో తల్లి సహకారంతో ఎంఏ ఇంగ్లీష్ లిటరేచర్ వరకు చదివాడు. ప్రస్తుతం ఆ యువకుడు ఉద్యోగం కోసం అన్వేషిస్తున్నాడు. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ను కలిశారు. తనకు ఉద్యోగంతో పాటు పెన్షన్ సౌకర్యం అలాగే ఒక దివ్యాంగుల మోటార్ సైకిల్ కావాలని అభ్యర్థించాడు. సదరు వాసుదేవశాస్త్రిని దగ్గుపాటి ఆప్యాయంగా పలకరిస్తూ.. కచ్చితంగా నీకు ప్రభుత్వ అధికారులతో మాట్లాడి పెన్షన్ సౌకర్యం, ద్విచక్ర వాహనం వెంటనే వచ్చేలా చూస్తానన్నారు. అలాగే ఉద్యోగ విషయంలో కూడా తనవంతుగా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. దీంతో ఆ యువకుడు సంతోషం వ్యక్తం చేస్తూ దగ్గుపాటికి ధన్యవాదాలు తెలిపారు.



## అనంతపురం ఎంపీ, ఎమ్మెల్యేలకు శుభాకాంక్షలు తెలిపిన జనసేన జయరామిరెడ్డి..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :**

అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ , మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజులకు జనసేన జిల్లా ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థులుగా అఖండ విజయం సొంతం చేసుకున్నందుకు తెలిపారు. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజులను ఆదివారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి జయరాం రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.



**ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసిన కటారు పశుపతి నాథ రెడ్డి**

**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** రాయదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా భారీ మెజారిటీతో గెలుపొందిన తర్వాత పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులును ప్రముఖ శ్రీ ద్వారక మాయి ఫార్మా పశుపతి నాథ రెడ్డి మిత్రబృందంతో మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించి అభినందనలు తెలియజేశారు. అనంతరం పశుపతి నాథ రెడ్డి మాట్లాడుతు మా అన్న కాలవ శ్రీనివాసులు రాయదుర్గం చరిత్రలోనే ఇంతటి భారీ ఘనవిజయం సాధించడం చాలా సంతోషం, అలాగే రాయదుర్గం నియోజకవర్గం అభివృద్ధి శీనన్నతోనే సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో కటారు పశుపతి నాథ రెడ్డి, బుళ్లారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మేయర్ మహమ్మద్ వసీంకు
# అరుదైన అవకాశం

▸▸ మొదటి పేజీ తరువాయి

భరించనుంది.

**అనంత నగర మేయర్ కే అవకాశం ఎందుకంటే..**

అనంతపురం కు రష్యా తో ఉన్నటువంటి చారిత్రాత్మక అనుబంధం వల్లే అనంతపురం నగరాన్ని ఎంపిక చేశారు. 15వ శతాబ్దంలో ప్రథమ రష్యన్ యాత్రికుడు అఫానసీ నికితిన్ విజయనగర సామ్రాజ్యంలో భాగమైనటువంటి అనంతపురాన్ని సందర్శించాడు. ఈ సందర్శనకు సంబంధించినటువంటి అంశాలు ఇటీవల కజాన్ లో జరిగినటువంటి అసోసియేషన్ వ్యవస్థాపక సమావేశంలో అనంతపురం ప్రాధాన్యతను గుర్తు చేశారు. అందుకే భారతదేశ నుంచి పింక్ సిటీగా గుర్తింపు పొందినటువంటి జైపూర్, క్యాలీకట్,త్రిశూర్, నాగర్ కోయిల్ తో పాటు అనంతపురం నగరాన్ని ప్రాతిపదికన తీసుకొని నగర ప్రథమ పౌరుడు అయినటువంటి మేయర్ కు ఆహ్వానం పంపారు. ఎప్పుడో 15వ శతాబ్దంలో అనంతపురాన్ని సందర్శించిన రష్యన్ యాత్రికుని రచనలను పరిగణలోకి తీసుకొని అనంతపురం నగరం ఎంపిక చేయడం గర్వకారణంగా చెప్పుకోవచ్చు.

ఇలాంటి అవకాశాల వల్ల చిరకాల సంబంధాలకి, సంస్కృతి సాంప్రదాయాల మేలవింపుకు మరింత అవకాశం ఏర్పడుతుంది. రష్యాలో జరిగే సమావేశానికి అనంతపురం నుంచి మేయర్ వెళుతుండడంతో అంతర్జాతీయ స్థాయిలో అనంతపురం నగరంకు గుర్తింపు లభించినట్లు అయిం ది. రష్యన్ ప్రభుత్వము అనంతపురం నగరాన్ని గుర్తించారంటే నగరంలోని ప్రజలు అందరి విజయంగా దీన్ని భావిస్తున్నానని మేయర్ వసీం తెలియజేశారు. ఈ సదస్సులో పాల్గొనడానికి నాకు అవకాశం దక్కడం చాలా ఆనందంగా ఉందన్నారు.

## టిడిపి రైతుల పక్షపాతి
### - గౌని ప్రతాప్ రెడ్డి



**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** రాయదుర్గం పట్టణంలో జరిగిన టీడీపీ ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు విజయోత్సవ ర్యాలీలో గౌని ప్రతాప్ రెడ్డి ప్రసంగిస్తూ తమ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని చెప్పకనే చెప్పారని, అందులో ముఖ్యంగా రైతులకు ఉపయోగపడే రకంగా హెచ్ ఎల్ సీ ఆధునీకీకరణకు తక్షణ చర్యలు తీసుకుంటామని, కృష్ణా జలాలను బీటీపీ ప్రాజెక్ట్ కు తీసుకు వస్తాం, నెమకల్లు బ్యాలన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణ పనులను మొదలుపెడతాం అని బహిరంగ విజయోత్సవ ర్యాలీలో ప్రకటించడం హర్షదాయకం అన్నారు. ఎలక్షన్ కు ముందు నేతలు ఓట్ల కోసం అమలు కాని హామీలు ఇవ్వడం మనమందరం చూస్తూ ఉంటాం, కానీ విజయం సాధించిన తర్వాత కూడా మొట్టమొదటి తన ప్రసంగంలోనే మళ్ళీ ఒక లక్ష ఎకరాలకు నీరందించే దిశగా చర్యలు చెప్పడతాం అని ప్రకటించినదుకు వారికి కృతజ్ఞతపూర్వక నమస్సుంజలి అర్పిస్తున్నామన్నారు. రాయదుర్గం చరిత్రలో మీ విజయం నభూతో న భవిష్యత్ అని చెప్పవచ్చు. ప్రజలు మీ పై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటారని ఆశిస్తున్నానని గౌని ప్రతాప్ రెడ్డి తెలిపారు.

## బండరాయితో కొట్టి వ్యక్తి దారుణ హత్య



**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మురిడీ గ్రామం శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు మురిడప్ప అనే వ్యక్తిని రాయితో మోది హత్య చేసిన సంఘటన చోటు చేసుకుంది. పూర్తి వివరాలు ఇలా... మురిడప్ప గత 10సంవత్సరాలుగా ఆంజనేయస్వామి దేవస్థానం నందు స్వీపర్ గా పనిచేస్తు ఉండి గుడి చుట్టుపక్కల బంధువుల ఇళ్లలో తింటూ పనిచేసుకుంటు ఉండేవాడు. సాయంత్రం 4 గంటలప్పుడు మురిడప్ప చనిపోయి ఉన్నాడని సమాచారం తెలిసిన వెంటనే సంఘటన స్థలాన్ని ఎస్డిపిఓ రాయదుర్గం రూరల్ సీఐ శ్రీనివాసులు పరిశీలించారు. మురడప్ప ఆంజనేయస్వామి దేవస్థానంలోని కాంపౌండ్ నందు చివరన చికెన్ తెచ్చుకొని వంట చేసుకుంటూ ఉండగా మురడి గ్రామంలోని నివాస ముండే యేసు రాజు మధ్యాహ్నం సుమారు ఒంటిగంట సమయంలో మురిడప్ప దగ్గరికి వెళ్లి చికెన్ అడిగితే ఇవ్వలేదనే కారణంతో యేసు రాజు మురిడప్ప ను రాయితో కొట్టగా, తలకు తీవ్ర రక్త గాయమై మురిడప్ప అక్కడిక్కడే చనిపోయాడు. మురిడప్ప పినతల్లి అయిన పెనక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టడం జరుగుతుందని సిఐ శ్రీనివాసులు తెలిపారు.



## వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా సత్యకుమార్ బాధ్యతల స్వీకరణ

▸▸ మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా కేంద్ర మాజీ మంత్రి, విజయవాడ వెస్ట్ ఎమ్మెల్యే సుజనా చౌదరి తో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా సత్య కుమార్ మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో చేసిన అక్రమాలను దౌర్జన్యాలు భూదందాలను వెలికి తీసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో ఐదు కోట్ల 30 లక్షల మంది ప్రజలకు కార్పొరేట్ వైద్యానికి దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులు తీసుకుని వచ్చి ప్రతి పేదకు మంచి వైద్యాన్ని అందించే బాధ్యతను చంద్రబాబు నాయుడు ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ఎన్డీఏ ప్రభుత్వంలో పాలన ఎలా ఉంటుందో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చేసి చూపిస్తామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల కోసం స్క్రీనింగ్ ఏర్పాటు చేయడానికి రెండో ఫైల్ పై సంతకం చేయడం జరిగిందన్నారు. వీటి ద్వారా సర్వైవల్ ఓరల్ బెస్ట్ సర్వైవర్ క్యాన్సర్లను గుర్తించి మ్యాపింగ్ చేయడంతో కాకుండా శిక్షణ కూడా ఇప్పిస్తామన్నారు. శిక్షణ తీసుకున్న వారి నుంచి పట్టణ నుంచి గ్రామాలకు వెళ్లి క్యాన్సర్ పై ఐడెంటిటీ చేయడం తద్వారా అవగాహన తో పాటు నివారణ చర్యలు కూడా తీసుకొని వైద్యం అందించడం జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ క్యాన్సర్ రహిత దిశగా తీసుకుపోయేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కలసి ఒక అడుగు ముందుకు సాగడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర పెద్దల ఆశీస్సులతో అతిపెద్ద పదవిని తనకు నమ్మి ఇచ్చారని వారి నమ్మకాన్ని తూచా తప్పకుండా పాటించి వైద్యానికే ఒక ప్రత్యేకతను తీసుకొచ్చి ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్యాన్ని అందించి వారి ఆరోగ్యమే పరమావిడిగా పని చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులతో పాటు రాష్ట్రానికి చెందిన ముఖ్య నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అనంతపురానికి చేరుకున్న కార్గిల్ విజయ్ దివస్ ఆర్మీ బైక్ యాత్ర

▸▸ మొదటి పేజీ తరువాయి



ప్రాంతంలో ఆర్మీ విధులు నిర్వహించిన మాజీ సైనికులను లెఫ్టినెంట్ కల్నల్ మనోజ్ కుమార్ నాయర్, అడిషనల్ ఎస్పీ విజయభాస్కర్ రెడ్డి , జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి. తిమ్మప్ప, టౌన్ డీఎస్పీ ప్రతాప్ కుమార్ , కెప్టెన్ ఆదర్శ్ జన్మేదా తదితరులు కార్గిల్ విజయ్ దివస్ బ్యాడ్జ్ లతో సన్మానం చేసారు. అనంతరం, మాజీ సైనికులు, ఎన్సీసీ విద్యార్థులతో కార్గిల్ విజయ్ దివస్ ఆర్మీ మోటార్సైకిల్ యాత్ర జవాన్లు గ్రూప్ ఫోటో దిగి యువతలో స్ఫూర్తిని నింపారు. ఈ సందర్భంగా , కార్గిల్ విజయ్ దివస్ ఆర్మీ మోటార్సైకిల్ యాత్ర ఇన్చార్జ్ లెఫ్టినెంట్ కల్నల్ మనోజ్ కుమార్ నాయర్, కెప్టెన్ ఆదర్శ్ జన్మేదా, అదనపు ఎస్పీ విజయభాస్కర్ రెడ్డి , జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి. తిమ్మప్ప , మాజీ సైనికులు మాట్లాడుతూ 25 సంవత్సరాల క్రితం మన ఆర్మీ అధికారులు, పోరాడి, ప్రాణాలు సైతం పొగుట్టుకుని మన దేశానికి కార్గిల్ యుద్ధ విజయాన్ని అందించారని, కార్గిల్ విజయ్ దివస్ ఈ జూలై 26 తో రజతోత్సవం జరుపుకుంటుందని లెఫ్టినెంట్ కల్నల్ మనోజ్ కుమార్ నాయర్ తెలిపారు. ఇండియన్ ఆర్మీ మోటార్ సైకిల్ దక్షిణభారత యాత్ర ధనుష్కోడి నుండి ప్రారంభమై..మధురై, కోయంబత్తూర్, బెంగళూరు మీదుగా ఆదివారం అనంతపురం చేరుకున్నామని, సోమవారం ఉదయం 6:30 గంటలకు జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్. వి. ఐఏఎస్ వారు పిటీసీ స్టేడియం నుండి ఫ్లాగ్ ఆఫ్ చేస్తారని..అనంతరం హైదరాబాద్ మీదుగా నాగపూర్, గ్వాలియర్, ఢిల్లీ, కార్గిల్ చేరుకుంటారని లెఫ్టినెంట్ కల్నల్ మనోజ్ కుమార్ నాయర్ తెలిపారు.మాజీ సైనికులు పి. విశ్వేశ్వర రావు అధ్వర్యంలో మాజీ సైనికులు, అలాగే ఎన్సీసీ అధికారులు, స్టూడెంట్స్ , ట్రాఫిక్ సీఐ నారాయణ రెడ్డి, కార్గిల్ మోటార్ సైకిల్ యాత్ర సమన్వయ అధికారి సుబేదార్ సిద్దప్ప, జిల్లా సైనిక సంక్షేమ అధికారి కార్యాలయ సిబ్బంది గిరీష్, బాబా , అమర్నాథ్ తదితరులు పాల్గొనగా, జిల్లా సైనిక సంక్షేమ అధికారి కార్యాలయ సిబ్బంది, రమణ క్యాటరర్స్ వారు కార్గిల్ మోటర్ సైకిల్ ర్యాలీ ఆర్మీ జవానులు, అధికారులు, మాజీ సైనికులు, ఎన్ సీ సీ స్టూడెంట్స్ కు స్నాక్స్ , టీ, త్రాగు నీరు ఏర్పాటు చేశారు.

## పర్యావరణ సంరక్షణ సామాజిక బాధ్యత...

**సెంట్రల్ యూనివర్సిటీలో 1500 మొక్కలు నాటిన ప్రముఖ సైకాలజిస్ట్, ప్రాణదాత సేవా సంస్థ అధ్యక్షులు ఎలుగు సురేష్ కుమార్**





**అనంతపురం విద్య మేజర్ న్యూస్**

మొక్కల పెంపకం పర్యావరణ సంరక్షణ సామాజిక బాధ్యత అని ప్రముఖ సైకాలజిస్ట్, ప్రాణదాత సేవా సంస్థ అధ్యక్షులు ఎలుగు సురేష్ కుమార్ పేర్కొన్నారు. రెడ్డిపల్లి జైలు కు సమీపంలో ఉన్న సెంట్రల్ యూనివర్సిటీ లో ఉపకులపతి ఆచార్య కోరి అనుమతి మేరకు ప్లాంటేషన్ ఇంచార్జ్ అసోసియేట్ ప్రొఫెసర్ కేశవ రెడ్డి ఆధ్వర్యంలో మెగా ప్లాంటేషన్ లో భాగంగా 1500 మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. కేశవరెడ్డి 500 ఎకరాల విస్తీర్ణంలో కొత్తగా ప్రారంభమైన ఈ విశ్వవిద్యాలయంలో జీవవైవిద్య పరిరక్షణతో ఒక ఉద్యానవనంలా తీర్చిదిద్దేలా ఉపకులపతి ఆదేశాలమేరకు ఈ కార్యక్రమం చేపట్టుతున్నామని తెలియజే సారు. ప్రకృతి సేవయే పరమాత్మ సేవ అన్న నినాదంతో కోటివృక్ష యజ్ఞం తలపెట్టి స్వచ్ఛందంగా గత 8 నెలల్లో లక్ష మొక్కలను ఆంధ్రప్రదేశ్ లోనే కాకుండా భారతదేశంలో ఇతర రాష్ట్రాలలో.. ఇతర దేశాలలో కూడా ఒక ఉద్యమంలా తన మిత్రులు, విద్యార్థుల సహకారం తో మొక్కల పెంపకం, వాటి పరిరక్షణను కొనసాగిస్తున్నామని ప్రముఖ సైకాలజిస్ట్, ప్రాణదాత సేవా సంస్థ అధ్యక్షులు ఎలుగు సురేష్ కుమార్ పేర్కొన్నారు. గత వారం ఏడు రాష్ట్రాలలో స్వయంగా పర్యటించి పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కల్పించానని తెలిపారు. ప్రతి ఒక్కరూ భాద్యతగా చెట్లు పెంచి వాటిని సంరక్షించకపోతే భవిష్యత్ లో మానవ మనుగడ అతి భయంకరంగా ఉంటుందని హనుమంతు నాటు వైద్య సేవలందిస్తూ అనునిత్యం మొక్కల పెంపకం చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమాలకు వాలంటీర్స్ ను సమకూర్చడంలో తన వంతుగా కృషిచేస్తున్న సతీష్ అందరూ ఎవరికోసం ఎదురు చూడకుండా భాద్యతగా ఈ మహోత్కార్యాన్ని చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో నాగభూషణం, ప్రతాప్, రాజేష్,సుబ్బారెడ్డి, దత్తు, మనోజ్, లింగం, హరి యూనివర్సిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## గో అక్రమ రవాణా, గోహత్యను అరికట్టండి

**- విశ్వహిందూ పరిషత్ గోరక్షణ దళం**



కనేకల్లు, మేజర్ న్యూస్ : గో అక్రమ రవాణా మరియు గోహత్యా నుండి గోమాతలను కాపాడాలని విశ్వ హిందు పరిషత్ మరియు గోరక్షణ దళం సభ్యులు కనేకల్ తహశీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్తు రాయదుర్గం అధ్యక్షులు దేవరెడ్డిపల్లి రాజేష్, కనేకల్ అధ్యక్షులు రవి స్వామి మాట్లాడుతూ
బక్రీద్ సందర్భంగా కనేకల్ పట్టణం మరియు పరిసర గ్రామాలలో జరిగే గో అక్రమ రవాణా మరియు గోహత్యల విషయమై విశ్వ హిందూ పరిషత్ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. హిందువులు గోమాతను పరమ పవిత్రంగా దేవతగా, ముక్కోటి దేవతలు కొలువై వున్న తల్లిగా భావిస్తారు. అటువంటి గోమాతను భారతదేశం యొక్క లౌకిక విధానానికి అనుగుణంగా హిందువుల మనోభావాలను, ఆచార సాంప్రదాయాలను గౌరవించాలన్నారు. సమాఖ్య స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్ గోవధ నిషేధ మరియు పశు సంరక్షణ చట్టం 1977 ప్రకారం గోహత్య నిషేధం ఉన్నప్పటికీ కొంతమంది అన్యమతస్తులు హిందువుల మనోభావాలను ఏమాత్రం గౌరవించకుండా బహిరంగ ప్రదేశాల్లో, రోడ్ల పైన మరియు జనావాస ప్రాంతాలలో ఎక్కడ పడితే అక్కడ గోవులను వధించడం, మాంసాన్ని విక్రయించడం నేరము అన్న చట్టం వున్నా కూడా పండుగ పేరుతో చట్ట వ్యతిరేకంగా యథేచ్ఛగా గోవులను అక్రమ రవాణా చేస్తున్నారు. అంతే కాకుండా అధికంగా హిందువులు నివసించే ప్రాంతాల్లో కూడా గోవధ చేస్తున్నారు. ఇలాంటి చర్యలు హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా వున్నాయని, ఇలాంటి చట్ట వ్యతిరేక గోహత్యలను మరియు అక్రమ పశువుల రవాణాను పోలీసులు అడ్డుకోవాలని పోలీసులకు విన్నవించమన్నారు. దీనిపై తగిన చర్యలు తీసుకోగలరని కోరుతూ ప్రత్యేక దృష్టి కనేకల్లు పట్టణం మరియు పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న గోహత్య గో అక్రమ రవాణా ను అరికట్టాలన్నారు. నగరంలోకి దారితీసే అన్ని రహదారుల్లో చెకో పోస్టులు ఏర్పాటు చేయాలన్నారు. అనధికారికంగా పట్టణాలలో ఉన్న అన్ని వధశాలలను గుర్తించి మూసివేయలన్నారు.. పండుగ సందర్భంగా సరైన పత్రాలు లేకుండా గోవులను కలిగి ఉండటం, తరలించడంను అడ్డుకోవాలన్నారు. గోవధ మరియు రవాణాను అడ్డుకొని అరెస్టు చేసి, పోలీసులకు అప్పగించే హక్కు ప్రతి పౌరుడికి చట్టం కల్పించినందున అక్రమ గో రవాణాను, గో వధలను భౌతికంగా విశ్వ హిందూ పరిషత్ అడ్డుకుంటుందనీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దేవ రెడ్డి పల్లి రాజేష్, రవి స్వామి, దత్త తిప్పేస్వామి, సప్తగిరి చిన్న సిద్దు రమేష్, విశ్వ హిందూ పరిషత్ భజరంగ్ దళ్ గౌరక్షక దళం సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దగ్గుపాటి ఇంటి వద్ద తగ్గని కార్యకర్తల తాకిడి

**శుభాకాంక్షలు తెలిపేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చిన కార్యకర్తలు**

**అందర్నీ ఆప్యాయంగా పలుకరించిన ఎమ్మెల్యే దగ్గుపాటి**

**మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే దగ్గుపాటిని కలిసిన అధికారులు**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్**

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యేగా గెలిచి 2వారాలు కావస్తున్నా.. దగ్గుపాటి ఇంటి వద్ద సందడి ఏమాత్రం తగ్గలేదు. అర్బన్ కార్యాలయం వద్దకు వందలాదిగా నాయకుల, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు తరలివచ్చి.. ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. మరో వైపు వివిధ శాఖల అధికారులు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ని కలిసి అభినందనలు తెలియజేశారు. ఉదయం నుంచి రాత్రి వరకు శుభాకాంక్షల వెల్లువ సాగింది. ప్రతి ఒకర్నీ ఆయన ఆప్యాయంగా పలుకరించారు. డ్రైవర్స్ అసోసియేషన్ నాయకులు, ఆటోనగర్ కార్మికులు, ఎలక్ట్రికల్ ప్లంబర్ అసోసియేషన్ సంఘాల నాయకులు ఎమ్మెల్యే దగ్గుపాటిని కలిశారు. అందరం సమిష్టిగా కష్టపడటం వల్లనే ఈ విజయం వచ్చిందని దగ్గుపాటి అన్నారు. ఇది నా ఒక్కడి విజయం కాదని.. అందరం సమిష్టిగా పని చేయడం వలనే వచ్చిందన్నారు. భవిష్యత్ లో మనం ప్రజల కోసం బాధ్యతగా పని చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.



## మంత్రి సత్యకుమార్‌కు శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నాయకులు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా సత్య కుమార్ యాదవ్ ఆదివారం అమరావతిలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అనంతపురం జిల్లా బిజెపి నాయకులు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చక్రధర్ యాదవ్, అనంతపురం అసెంబ్లీ కన్వీనర్ గొంది అశోక్, బిజెపి నాయకులు అంజి, కొనకొండ్ల రాజేష్, ఈశ్వర్ తదితరులు మంత్రి సత్య కుమార్ ను కలిసి పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ బిజెపిలో సుదీర్ఘకాలం అంకితభావంతో పనిచేసిన సత్యకుమార్ కు మంత్రి పదవి ఇవ్వడం హర్షనీయమని తెలిపారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని పదవులు అధిరోహించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

## మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజుకు శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజును పెద్దవడుగూరు మండలానికి చెందిన టిడిపి ఎస్సీ నాయకుడు కొత్తూరు నాగరాజు (రాజు) ఆదివారం అనంతపురంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు. స్వయం కృషితో ఎమ్మెల్యే స్థాయికి ఎదిగిన ఎమ్మెస్ రాజు యువతకు ఆదర్శం అని నాగరాజు అన్నారు.

## మంత్రిని కలిసిన బిజెపి నాయకులు



పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ని కలిసిన పుట్టపర్తి బీజేపీ నాయకులు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కల్లుగీత కార్మికుల కన్వీనర్ హరికృష్ణ గౌడ్ జిల్లా మీడియా కన్వీనర్ జ్యోతి ప్రసాద్ జిల్లా కోశాధికారి సురేంద్ర బాబు, విజయవాడ సచివాలయంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వై సత్యకుమార్ యాదవ్‌ని మర్యాద పూర్వకంగా కలిసి దుశాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన భారత ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్లో బిజెపి జనసేన తెలుగుదేశం ఉమ్మడి ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటైన శుభ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నూతన క్యాబినెట్ మంత్రివర్గంలో ఆరోగ్య, కుటుంబ సంక్షేమం , వైద్య విద్య శాఖ మంత్రిగా ధర్మవరం ఎమ్మెల్యే వై సత్యకుమార్ యాదవ్‌ని నియమించడం శుభపరిణామం ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దగల సత్తా ఉన్న వ్యక్తి సత్యకుమార్ యాదవ్, కేంద్ర ప్రభుత్వ పెద్దలతో సత్సంబంధాలు కలిగిన వ్యక్తి రాష్ట్ర అభివృద్ధి కోసం, శ్రీ సత్యసాయి జిల్లా అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు, పరిశ్రమలు తీసుకురాగల సమర్ధమైన వ్యక్తి అని తెలిపారు. ఈ సందర్భంగా పుట్టపర్తి లో 100 పడకల ఆసుపత్రి మంజూరు చేయాలని కోరారు. ఆయనకు మంత్రివర్గంలో చోటు కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి ప్రత్యేక శుభాకాంక్షలు బిజెపి నాయకులు పాల్గొన్నారు

## జనసేన అధ్యక్షుడు టిసి వరుణ్‌కు శుభాకాంక్షలు తెలిపిన జనసేన యువనాయకులు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురం జిల్లాల జనసేన పార్టీ అధ్యక్షులు టి సి వరుణ్, జనసేన సీనియర్ నాయకులు కాయగూర లక్ష్మి పతి లకు జనసేన యువ నాయకులు బళ్లారి అనిల్ కుమార్ పుష్పగుచం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 14 అసెంబ్లీ నియోజకవర్గాలు, రెండు పార్లమెంట్ స్థానాల్లో కూటమి అభ్యర్థుల విజయానికి జనసేన అధ్యక్షులు వరుణ్ విశేష కృషి చేశారని బళ్లారి అనిల్ కొనియాడారు. వరుణ్ అన్న నాయకత్వంలో జనసేన పార్టీని మరింత బలోపరుస్తామని బళ్లారి అనిల్ పేర్కొన్నారు.

# నియోజకవర్గ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటా

- ఈ గెలుపు ప్రజల గెలుపు..
- కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట
- వేల సంఖ్యలో తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు



కదిరి, మేజర్‌న్యూస్ : గత 20 సంవత్సరాలుగా కదిరి నియోజకవర్గ ప్రజలు తనను వారి కుటుంబంలో ఒకరిగా ఆదరిస్తూ వస్తున్నారని, వారి ప్రేమాభిమానాలు మరువలేనవని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అన్నారు. ఆదివారం పట్టణ సమీపంలోని మదనపల్లి రోడ్డులో ఉన్న పీవీఆర్ ఫంక్షన్ హాల్ నందు టిడిపి, జనసేన, బీజేపీ కార్యకర్తల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పార్టీల శ్రేణులు వేలసంఖ్యలో తరలి వచ్చారు. ఈ సందర్బంగా కార్యకర్తలనుద్దేశించి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎన్నికలలో కూటమి తరపున పోటీ చేశానని, నియోజకవర్గ ప్రజలు తనపై విశ్వాసంతో ఎమ్మెల్యేగా తనను గెలిపించడంతో పాటు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడం జరిగిందన్నారు. తన గెలుపు కోస కృషి చేసి నాయకులు, కార్యకర్తల ఈ ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజలు తనపై నమ్మకంతో ఎమ్మెల్యేగా గెలిపించారని, ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకొంటానని, నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజలకు సంక్షేమ పథకాలు, వారి అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్బంగానే వేల సంఖ్యలో పాల్గొన్న కార్యకర్తలకు ఎమ్మెల్యే కందికుంట సన్మానించడంతో పాటు పుష్పగుచ్చాలు అందజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఫంక్షన్ హాల్ వద్ద నియోజకవర్గ కార్యకర్తలు, నాయకులకు విందుభోజనం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ స్వయంగా నాయకులు, కార్యకర్తలకు భోజనం వడ్డించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి, యువ నాయకులు వంశీక్రిష్ణ, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి పవన్‌కుమార్‌రెడ్డి, జనసేన ఇన్‌చార్జ్ భైరవప్రసాద్, జనసేన నాయకులు బ్లూమూన్ శివశంకర్, మహిళా నాయకురాలు పర్వీన్‌భాను, పట్టణాధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, టిడిపి మైనార్టీ నాయకులు అహ్మద్‌వలీ, ఆయూబ్‌ఖాన్, కౌన్సిలర్లు, రాష్ట్ర, జిల్లా, మండలాల నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



### నూతన సాంకేతికనైపుణ్యాలను అందిపుచ్చుకుని

# ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

- ఉప్పర (సగర) పుత్రులకు ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి - డిఈఓ మీనాక్షి పిలుపు

హిందూపురం మేజర్ న్యూస్: హిందూపురం డివిజన్ శ్రీ భగీరథ ఎడ్యుకేషనల్ సేవా ట్రస్ట్ వారి ఆధ్వర్యమున శ్రీ సత్యసాయి జిల్లాలోని ఉప్పర (సగర) విద్యార్థులు 2024 మార్చి నెలలో 10వ తరగతిలో ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలలో 375 మార్కుల పైబడి అదేవిధంగా ఇంటర్మీడియట్ నందు 700 పైబడిన మార్కులతో వుత్తీర్ణులైన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతుల ప్రదానోత్సవం కార్యక్రమం ఆదివారం స్థానిక సప్తగిరి కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, శ్రీ సత్యసాయి జిల్లా డిఇఓ మీనాక్షి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యకు మించిన సంపద లేదని విద్యతో దేన్నైనా సాధించవచ్చని అన్నారు. నూతన టెక్నాలజీని సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాల వైపు అడుగులు వేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు. అనంతరం ముఖ్య అతిథులు చేతుల మీదుగా విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు, నగదును బహుకరించారు. ఈ



కార్యక్రమంలో అధ్యక్షుడు ఆదినారాయణ, అనంతపురం శారద, మాజీ జెడ్పిటిసి వెంకటరమణ, సప్తగిరి కళాశాల ఎక్స్ సిఈఓ ఈశ్వరరెడ్డి, మహంతిష్, రాజశేఖర్, కార్యదర్శి ఎల్ఐసి వెంకటేశులు, ట్రెజరర్ పైడేటీ రామాంజినేయులు, కిష్టప్ప, నాగప్ప, జాయింట్ సెక్రటరీ శ్రీరాములు, నాగముని, నాగరాజు, నర్సింహారెడ్డి , ఈశ్వరప్ప,తిమ్మగానిపల్లి రామస్వామి, టీచర్ అశ్వర్తప్ప,గోపాల్ విద్యార్థులు వారి తల్లిదండ్రులు డివిజన్ పరిధిలోని సగర ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన వేసవి యోగా శిక్షణ తరగతులు



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : వివేకానంద యోగ కేంద్రం, యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహించిన యోగశిక్షణ వేసవి శిక్షణ తరగతులు ఆదివారం ముగిసాయి. ఈ సందర్భంగా శిక్షణ పొందిన విద్యార్థులందరికీ పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయుష్ డాక్టర్ రామ్ కుమార్ యోగా అభివృద్ధికి కృషి చేస్తున్న వివేకానంద కేంద్ర సభ్యులను అభినందించారు. విజేతలైన విద్యార్థులకు ఇంటర్నేషనల్ యోగా డే రోజున సర్టిఫికెట్ల ప్రధానం చేశారు. యోగ కేంద్ర, యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజశేఖర్ రెడ్డి,కార్యదర్శి మారుతి ప్రసాద్ మాట్లాడుతూ స్టేట్ లెవెల్ యోగాసనా పోటీలకు సన్నద్ధం చేయుటకు ప్రతి ఆదివారము విద్యార్థులకు ప్రతేక శిక్షణ ఇవ్వనున్నట్లు, తెలిపారు. ఈ కార్యక్రమంలో వివేకానంద వివేకానంద యోగ కేంద్ర వైస్ ప్రెసిడెంట్ దివాకర్ ,యోగ టీచర్లు జడ్జిలు తారక్ రామయ్య, పుల్లయ్య ,సుశీల కృష్ణవేణి, దాదులూరయ్య,గురు రాజారావు, కృష్ణ, లలిత రెడ్డి , నాగేంద్ర, తల్లిదండ్రులు హాజరయ్యి ప్రసంగించారు.

## యుపిఎస్‌సి-సివిల్ సర్వీస్ పరీక్షలను తనిఖీ చేసిన జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణాధికారి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం ఆర్ట్స్ కాలేజ్, ఎస్ ఎస్ బి ఎన్ డిగ్రీ కళాశాల నందు జరుగుతున్న యు పి ఎస్ సి-సివిల్ సర్వీస్ పరీక్షలను అనంతపురం జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి వైఖుం నిదియా దేవి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె పరీక్ష కేంద్రాల్లో ఏర్పాట్లను పరిశీలించారు,. పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు.



# నాణ్యమైన నిత్యావసర సరుకులను అందిస్తాం

**- ఆర్డీవో వెంకట శివరామిరెడ్డి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రజలందరికీ నాణ్యమైన సరియైన దూకంతో ఉండిన నిత్యావసర సరుకులను తప్పక పంపిణీ చేస్తామని ఆర్డిఓ వెంకట శివరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆదేశాలు జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు డివిజన్ పరిధిలోని చెన్నై కొత్తపల్లి, ధర్మవరం, ముదిగుబ్బ మండలాలలోని స్టాక్ పాయింట్స్ ను వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టాక్ పాయింట్ లో ఉన్న కందిపప్పు, నూనె, ల్యాండ్ మై గా చెక్ చేయడం జరిగిందని తెలిపారు.పంచదార యొక్క నిల్వ రిజిస్టర్ ను కూడా తనిఖీ చేసి, అక్కడక్కడ ఉన్న వాటిని తూకాలను చూసి పరిశీలించారు. ఎక్కడ ఎటువంటి పొరపాటు లేకుండా హెచ్చు,తగ్గులు తూకం లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని స్టాక్ పాయింట్ సిబ్బందికి ఆదేశించడం జరిగిందని తెలిపారు. మా పరిశీలల్లో ఎటువంటి లోపాలు లేవని, ఉన్న విషయాన్ని కలెక్టర్ కార్యాలయానికి పంపడం జరుగుతుందని తెలిపారు. మున్ముందు కూడా తనిఖీలు నిర్వహించి, ప్రజలకు సరి అయిన తూకంతో నిండిన నిత్యవసర సరుకులను, తప్పక పంపిణీ చేసే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు లక్ష్మీదేవి, శారద, రమాదేవి, అంపయ్య, ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# షుగర్ వ్యాధి పట్ల ప్రజలు తప్పక అప్రమత్తంగా ఉండాలి

**- స్పందన హాస్పిటల్ డాక్టర్ బషీర్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణ, గ్రామీణ ప్రాంత ప్రజలు షుగర్ వ్యాధి పట్ల తప్పక అప్రమత్తంగా ఉండాలని, తద్వారా ఆరోగ్యం కుదుటపడే అవకాశం ఉందని స్పందన అధినేత డాక్టర్ బషీర్, సతీమణి డాక్టర్ సోనియా తెలిపారు. ఈ సందర్భంగా వారు జాతీయ మధుమేహ వ్యాధి వారోత్సవాలు సందర్భంగా వాళ్ళ విషయాలను ప్రజలకు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మధుమేహం (షుగర్ వ్యాధి) వయసుతో నిమిత్తం లేకుండా అందరికీ ఆ వ్యాధి వస్తుంది అన్నారు. యుద్ధ వయసులో ఉన్న వారిలో ఎక్కువగా ఈ వ్యాధి ప్రభావం చూపుతుందని, మధుమేహ సమస్యల నివారణకు అధిక ప్రమాద జనాభాలో రక్తంలో చక్కెరలను క్రమం తప్పకుండా పరీక్షించడం చాలా ముఖ్యమన్నారు. మధుమేహం యొక్క లక్షణాలు అస్పష్టంగా ఉంటాయని, జీవన శైలిలో మార్పులు చేయాలని, జాగింగ్,ఆటలు ఆడటం మితమైన తీవ్రతతో కూడిన వ్యాయామం చేయాలని తెలిపారు. మనిషి రక్తంలో గ్లూకోస్ శాతం సాధారణ కన్నా ఎక్కువగా ఉండే స్థితిని మధుమేహ వ్యాధి (డయాబెటిస్) అని అంటారని తెలిపారు. ఈ వ్యాధి అనేక రకాలుగా ఉంటుందని టైప్ వన్ డయాబెటిస్, టైప్ టు డయాబెటిస్, గర్భిణీ స్త్రీలలో డయాబెటిస్, ఇతర కార్యాలయం వల్ల వచ్చే దయా బే టిష్ ఉంటాయన్నారు. ఈ వ్యాధి శరీరంలో ఉన్నప్పటికీ దాని లక్షణాలు బయటపడడానికి కొన్నిసార్లు దాదాపు 5 సంవత్సరాల పైనే పట్టవచ్చునని తెలిపారు. కావున లక్షణాల కోసం ఎదురు చూడకుండా అప్పుడప్పుడు రక్తంలో గ్లూకోస్ పరీక్షలు చేయించుకోవడం చాలా మంచిది అని తెలిపారు. తద్వారా ముందుగానే డయాబెటిస్ ను గుర్తించే అవకాశం ఉందని తెలిపారు. ఈ వ్యాధి ఉన్నవారు ఆహారం పట్ల సంపూర్ణ అవగాహన పెంచుకోవాలని సిరంజి ద్వారా, పెన్ ద్వారా లేక పంపు ద్వారా వేసుకోవాల్సి ఉంటుందని స్వయంగా వేసుకోవడం నేర్చుకోవాలని తెలిపారు. ప్రతినెల వైద్యున్ని సంప్రదించాలని, అవసరమైతే ఫోన్ ద్వారా అయినా కూడా సంప్రదించి బీపీ చెక్ చేయించుకోవాలని తెలిపారు. ఈ వ్యాధి లక్షణాలలో ఎక్కువ దప్పిక, ఎక్కువ ఆకలి, ఎక్కువ మూత్ర విసర్జన, బరువు తగ్గడం లాంటివి అని తెలిపారు. ఇన్సులిన్ వాడకపోతే డయాబెటిస్ లో కిటో ఆసిటోసిస్ అనే ప్రమాదకర స్థితి ఏర్పడుతుందని తెలిపారు. సాధారణంగా 45 సంవత్సరాలు పైబడిన వారిలో గాని, అంతకన్నా చిన్నవయసులో కూడా ఈ వ్యాధి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అవసరమైన సమయాలలో తప్పక అనుకూలమైన ఆసుపత్రిలో రక్తపరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ఆహారాన్ని ఒకే మారుకాకుండా పలుమార్లుగా విభజించుకొని భుజించాలని తెలిపారు. బ్రేక్ ఫాస్ట్ ను రెండు సమాన భాగాలుగా రెండు గంటలు తేడాతో కూడా భుజించవచ్చునని తెలిపారు. మహిళల్లో గర్భం దాల్చిక ముందే డయాబెటిస్ ఉంటే, గర్భం రాక మునుపే రక్తంలో గ్లూకోజులు నియంత్రణలో ఉంచుకోవాలని తెలిపారు. మూత్రపిండాలు, కన్ను, రెటీనా, రక్తపోటులు పరీక్షించుకోవాలని, ఒకవేళ రెటీనోపతి పెరిగే అవకాశం ఉన్నందున తరచూ రెటీనా పరీక్షలు కూడా చేయించుకోవాలని తెలిపారు. కావున ప్రజలు పై విషయాలను తప్పక పాటించి ఆరోగ్యాన్ని పదిలంగా చేసుకోవాలని తెలిపారు.

## కేజీబీవీ ఉద్యోగుల సమస్యలు తీర్చండి

**-జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వినతి పత్రాన్ని అందజేసిన వైనం**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా కస్తూరి బాగాంధీ బాలిక విద్యాలయ ముకు చెందిన ఉద్యోగులు సమస్యలను తీర్చాలని కోరుతూ శంకరమ్మ,గీత సువర్ణ లక్ష్మి, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిరకం మధుసూదన్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూకేజీబీవీ ఉద్యోగుల ప్రధాన సమస్యలు రాష్ట్రవ్యాప్తంగా 352 కేజీబీవీ ఉద్యోగులలో 4579 మంది ఉద్యోగులుగా 2005 వ సంవత్సరం నుండి కొనసాగుతున్నారని, అప్పుడు మా కష్టాన్ని గుర్తించి 2018 లో తెలుగుదేశం ప్రభుత్వం కేజీబీవీ స్టాఫ్ కి వర్తింపజేయమని ఉత్తర్వులు నెంబర్24 తో ఎం టి ఎస్ ఇవ్వండి అని ఆర్డర్ ఇవ్వడం జరిగిందని, కానీ ఆ తర్వాత వైఎస్ఆర్సిపి గవర్నమెంట్ అధికారంలోకి వచ్చాక ఆ జీవోను రద్దు చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. వైయస్సార్సీపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మమ్మల్ని క్రమబద్ధకరిస్తారని చెప్పి మమ్మల్ని మోసం చేయడం జరిగిందన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ద్వారా మాకు న్యాయం జరుగుతుందని భావించి, మీకు సమస్యలను తెలుపుతూ వినతిపత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. అనంతరం చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ తప్పకుండా మీ సమస్యలు జనసేన పార్టీ అధ్యక్షులు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి తప్పకుండా మీ సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు.

## జిల్లా కలెక్టర్ ను కలిసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి

**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ని వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసిన శింగనమల నియోజకవర్గం శాసనసభ్యురాలు బండారు శ్రావణి శ్రీ.



## ఎన్జీవో హెూమ్ తాలూకా కార్యదర్శి ఏకగ్రీవ ఎంపిక



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఏపీ ఎన్జీవోస్ అసోసి యేషన్ హెూమ్ లో కార్యవర్గ సమా వేశాన్ని నిర్వహించడం జరి గింది. ఈ సమా వేశం లో గత కొన్ని నెలలుగా కార్యదర్శి బదిలీ కావ డంతో, ఆ పోస్టును తాడిమర్రి తాసిల్దారుగా పనిచేస్తున్న సి. భాస్కర్ రెడ్డిని ఏకగ్రీవంగా కార్యవర్గం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ నాకిచ్చిన ఈ పదవిని బాధ్యతగా స్వీకరిస్తూ ఉద్యోగుల సమస్యలపై పోరాటం చేస్తూ పరిష్కరిస్తానని తెలిపారు. అనంతరం నూతన ప్రభుత్వానికి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్, స్థానిక ఎమ్మెల్యే, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ఉద్యోగులకు అన్ని రకాలుగా అండగా ఉండాలని వారు కోరారు. అనంతరం భాస్కర్ రెడ్డిని ఎన్జీవో హెూం కార్యవర్గం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో హెూం సభ్యులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పల్లె పరామర్శ..

**-ఆర్థిక సాయం**



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** మండలంలోని నల్లసిం గయ్యగారి పల్లికి చెందిన ఎస్. అగావలి కుమారుడు ఎస్ బాబా ఫక్రుద్దీన్ రోడ్డు ప్రమా దంలో మృతి చెందా రు. ఈ విషయం తెలుసుకొన్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి వారి స్వగ్రామానికి వెళ్లి పార్థివ దేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామ ర్శించి అన్ని విధాల అండగా ఉంటానని మనో ధైర్యం చెప్పారు. కుటుంబానికి ఆర్థిక సాయం అందించి పిల్ల ల చదువులకు సాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యక ర్తలు పాల్గొన్నారు.

## కార్యకర్తకు అండగా ఎమ్మెల్యే కందికుంట

**-లక్ష ఆర్థిక సాయం**

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రాగన్నగారి పల్లికి చెందిన మదన్ రెడ్డి బెంగుళూరులో రోడ్డు ప్రమాదంలో గాయపడి అక్కడే ప్రైవేటు వైద్య శాలలో చికిత్స పొందు తున్నారు. మండల కన్వీనర్ రాజశేఖర్ ద్వారా సమాచారం అందుకున్న కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ వైద్య ఖర్చులనుగాను లక్ష రూపాయిలు ఆర్థిక సాయం అందించా రు. అలాగే మాజీ ఎంపీపీ తాటిచర్ల మాభుసాబ్ 50 వేలు ఆర్థిక సాయం అందించారు. ఆపదలో ఉన్న టీడిపి అభిమానికి మేము న్నాం అంటూ సాయం అందించిన ఎమ్మె ల్యేకు, పార్టీ శ్రేణులుకు కుటుంబ సభ్యులు ధన్యవాదములు తెలిపారు. మాజీ సింగిల్ విండో ప్రెసి డెంట్ ఎద్దుల అంజి నప్ప, గంగులప్ప లున్నారు.

## యోగ అవగాహనపై ర్యాలీ

**- యోగ ఆర్గనైజర్ నరసింహులు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఈ నెల 21వ తేదీ నాడు శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా స్థానిక వివేకానంద కేంద్రం యోగా ఆర్గనైజర్ పి నర్సింహులు ఆధ్వర్యంలో యోగా ర్యాలీ పట్టణ ప్రజలు యోగా మీద అవగాహన కోసం( యోగ అవేర్నెస్ కోసం) బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది అని యోగ ఆర్గనైజర్ నరసింహులు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ జూన్ 21వ తేదీ యోగ డే సందర్భంగా పట్టణంలోని యోగ సెంటర్లు సంయుక్తంగా ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల నందు ఉదయం ఆరు గంటల నుండి ఏడు గంటల 30 నిమిషాల వరకు కామన్ యోగ ప్రోటోకాల్ ప్రకారం యోగా నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆధ్యాత్మిక యోగ కేంద్రం ప్రెసిడెంట్ గుర్రం వేణుగోపాల్, టీచర్ నాగరాజు, సుబ్బయ్య శెట్టి, మోహన్ రెడ్డి, నాగభూషణ్ రెడ్డి, సూర్య నారాయణ, కమిటీ సభ్యులు పాల్గొంటారని తెలిపారు. యోగా మీద ఆసక్తి ఉన్నవారు, పట్టణ ప్రజలు అందరూ పాల్గొనాలని విజయవంతం చేయాలని వారు కోరారు.

## టిడిపి కార్యకర్తకు ఆర్థిక సహాయం



లేపాక్షి మేజర్ న్యూస్: మండల పరిధిలోని పులవతి పంచాయతీ తిలక్ నగర్ కు చెందిన దాదు అనే తెలుగుదేశం కార్యకర్తకు పక్షపాతం సోకింది. ఈ విషయం తెలుసుకున్న స్థానిక టిడిపి నాయకులు లేపాక్షి మండల రెడ్డి సంఘం ప్రధాన కార్యదర్శి ఆంజనేయ రెడ్డి ఆదివారం నాడు దాదు గృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని చెప్పి రూ.5000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఇటీవల ఏడు రోజుల క్రితం పక్షపాతం తగలడంతో కుడి చేయి కుడికాలు పూర్తిగా స్పర్శ కోల్పోయింది అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు తిమ్మగానిపల్లి వెంకటేష్ , నాగభూషణం, ఫయాజ్, గోవిందప్ప, శివానంద, అస్వర్థప్ప, ఖలీమ్, అమాలి గంగాధరప్ప, నరసింహ, వీరభద్ర చారి, బేల్దారి గంగాధర తదితరులు పాల్గొన్నారు.

## 18న ఓడిసి వారపు సంత వేలం

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: ఈనెల 18న ఉదయం 11 గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహిస్తున్న వారపు సంత వేలంపాట ను సర్పంచ్ గోవిందు అధ్యక్షతన నిర్వహి స్తున్నట్లు మండల ఈ ఓఆర్డి తెలిపారు. 2024 25 ఆర్థిక సంవ సంబంధించి ఈనెల జూన్ 11 నుండి 2025 మార్చి 31వ తేదీ వరకు వారపు సంత గేటు వసూలు చేసుకుని హక్కు పొందుటకై ఈ వేలం పాట నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. వేలంలో పాల్గొనేవారు పంచాయతీకి ఎలాంటి బకాయిలు ఉండకూ డదని, రూ..5000 దరావత్తు, బస్టాండ్ ఫీజు ధరావత్తు 50,000 చెల్లించి ఈ బహిరంగ వేలంలో పాల్గొన వచ్చాన్నారు.

## పెనుకొండకు పాదయాత్ర చేసిన తెలుగు తమ్ముళ్లు



నల్లమాడ, మేజర్ న్యూస్ : ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించింది. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రగా అయినందుకు పుట్టపర్తి ఎమ్మెల్యేగా పల్లె సింధూరరెడ్డి విజయం సాధించిన సందర్భంగా నల్లమాడ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నూరు బాషా, నబి రసూల్(నవీల్) నల్లమాడ నుండి నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తెలుగు తమ్ముళ్లు పాదయాత్రకు బయలుదేరారు. ఇరువురు పెనుకొండ బాబా దర్గాను దర్శించి వారి మొక్కుబడి తీర్చుకొని రావడంతో కార్యకర్తలకి తెలుగుదేశం పార్టీ నాయకులు కుటుంబ సభ్యులందరి తరుపున వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. నల్లమాడ నుంచి పెనుకొండకు పాదయాత్ర నిర్వహించడం పట్ల పలువురు నాయకులు, కార్యకర్తలు వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

## మెగా డీఎస్సీ ప్రకటన హర్షనీయం : డిటిఎఫ్

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెంటనే మెగా డీఎస్సీ ఫైల్ పై తొలి సంతకం అని చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంలో వాగ్దానం చేసారు. అన్న మాట ప్రకారం ఇవాళ రాష్ట్రవ్యాప్తంగా 16347 పోస్టులను అన్ని కేటగిరిలో విడు దల చేయడం హర్షిం చదగ్గ విషయమని డిటిఎఫ్ నాయకులు హర్ష వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా టిటిసి, బిఈడి చేసి నిరుద్యోగులు ఏమి చేయాలో తోచక ఎదురుచూస్తున్నారు. నిరుద్యోగ యువతకు ఇవాళ డీఎస్సీ ప్రకటన శుభ పరిణామం అని డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షర్ఫోద్దీన్,జి ల్లా అధ్యక్షులు గౌస్ లాజమ్ పేర్కొన్నారు. మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శి నర్సింహులు, సోమశేఖర్ మాట్లాడుతూ గతంలో తక్కువ పోస్టులతో డీఎస్సీ ప్రకటించడంతో టెట్కు చాలా మంది హాజరు కాలేదన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అత్యధిక పోస్టులతో మెగా డీఎస్సీని ప్రకటించ దంతో మరోసారి టెట్ నిర్వహించి నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని కోరారు. అమ్మకు వందనం ప్రభుత్వ పాఠశాలలు చదువుతున్న విద్యా ర్థులకు మాత్రమే కల్పించాలి. ప్రభుత్వ పాఠశాలలో మరింత బలోపేతం అవుతా యని తెలిపారు.

## చంద్రబాబు ఐదు సంతకాలపై హర్షం వ్యక్తం

చెన్నేకొత్తపల్లి (మేజర్ న్యూస్) రాష్ట్రవ్యాప్తంగా కొద్ది రోజుల క్రితం వెలువడిన రాష్ట్ర అసెంబ్లీ మరియు పార్లమెంటు ఫలితాల్లో విజయభేరి మోగించిన ఎన్డిఏ కూటమి ఇచ్చిన మాట ప్రకారం నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ముఖ్యమైన ఐదు ఫైళ్లపై తొలి సంతకం చేసి రాష్ట్రవ్యాప్తంగా ప్రజల మన్ననలు పొందుతున్నారు. ఈ సందర్భంగా చెన్నేకొత్తపల్లి మండల కేంద్రం నందు గల బీసీ కాలనీలో ఆదివారం స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో బీసీ కాలనీ వాసుల మధ్య నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ,పరిటాల సునీత ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. తర్వాత భారీ కేక్ ను కట్ చేసి ఆనంద పరవశం అయ్యారు. ఈ కార్యక్రమంలో చెన్నె కొత్తపల్లి తెదేపా పంచాయతీ అధ్యక్షులు చెన్నకేశవ గౌడ్, వడ్డీ దుర్గ, దాసరి నరేందర్ రెడ్డి మరియు పంచాయతీ తెదేపా కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎంపీపీ



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: రాష్ట్ర సచివాలయం లో రాష్ట్ర ఆరోగ్య, సంక్షేమ, వైద్య విద్య మంత్రిగా పదవి బాధ్యతలు స్వీకరిం చిన సత్య కుమార్ యాదవ్ కు ఆదివారం ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ శుభాకాంక్షలు అందజేశారు. అన్ని వర్గాల ప్రజలకు అత్యంత అవసరమైన, ప్రాధాన్యత కలిగిన ఆరోగ్య శాఖను, నిరు పేదల కుటుంబాల సంక్షేమానికి సాయం అందించే సంక్షేమ శాఖను, భావి వైద్యు లను తీర్చిదిద్దే వైద్య విద్య శాఖలను ప్రతి భావంతుడైన సత్య కుమార్ యాదవ్‌కు కేటాయించడం అభినందనీయమని, రాష్ట్ర భవిష్యత్తు కాంక్షించే నూతన కూటమి ప్రభుత్వం ప్రజలకు సేవలు అందించే శాఖలకు న్యాయం చేయ గల సమర్థత గల వారిని ఎన్నుకోవడం ప్రజల పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న అంకిత భావాన్ని సూచిస్తుంది అన్నారు. అనుభవజ్ఞులు, అంకితభావం గల యువతతో కూడిన నూతన ప్రభుత్వ ప్రజాప్రతినిధులు ప్రజలకు రానున్న కాలంలో మెరుగైన సేవలు అందిస్తారన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా నత్తనడకన సాగుతున్న ఆసుపత్రుల నిర్మాణం వేగ వంతం అవుతాయని, రోగులకు అవసరమైన స్థాయిలో వైద్య సిబ్బందిని ఏర్పాటు చేయడం, ఆసుపత్రుల లో ఆధునిక వైద్య సేవలు, మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని ఎంపీపీ ఆదినారా యణ యాదవ్ తెలిపారు.

## పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ స్కూల్ లో 35 సంవత్సరాల తరువాత 1989-90 సంవత్సర 10వ తరగతి బ్యాచ్ పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది .ఈ కార్యక్రమంలో గురువులు రామప్ప, రమణ, ఆంజనేయులు, విమలమ్మ, మీనా కుమారి ఆనాటి మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ కొలహలంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆనాటి గురువులకు పూలమాలలు, శాలువాలు, మెమొంటోళ్ళతో సత్కరిస్తూ మీరు నేర్పిన విద్యాబుద్ధుల వల్లే ఈరోజు ఈ స్థాయిలో మేము ఉండగలిగామంటూ ఆనాటి గురువులతో జ్ఞాపకాలు పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు మాజీ జడ్పీటీసి కాటప్ప గారి రామలింగారెడ్డి, సర్పంచుల సంఘమ్ జిల్లా మాజీ అధ్యక్షులు పసుపుల హనుమంతురెడ్డి, పసుపులేటి కొండయ్య,ప్రసాద్, మురళి,ప్రకాష్ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, నాగమునయ్య,శంకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రంగయ్య, నాగరాజు, సుధాకర్ రెడ్డి,విజయ కుమారి, వరలక్ష్మి, సావిత్రి దాదాపు 120 మంది పూర్వ విద్యార్థునులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీకి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మార్పీఎస్ నాయకులు




అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అసెంబ్లీ ఎన్నికలు సందర్భంగా జిల్లాలో ప్రశాంతంగా పోలింగ్ నిర్వహించడానికి విశేష కృషి చేసిన జిల్లా ఎస్పీని గౌతమిశాలికి ఎమ్మార్పీఎస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ గౌతమిశాలిని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర క్రమశిక్షణ కమిటి చైర్మన్ బీసీఆర్ దాస్ ఆధ్వర్యంలో రూరల్ మండల నాయకులు పుష్పగుచ్చాలు అందచేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీసీఆర్ దాస్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలోనే జిల్లా ఎస్పీగా వచ్చిన గౌతమి శాలి అతితక్కువ కాలంలోనే ఎన్నికల్లో అల్లర్లు, గొడవలు జరగకుండా ఎప్పటికప్పుడు పోలీసు అధికారులతో సమీక్షలు నిర్వహించి పోలింగ్ పకడ్బందీగా నిర్వహించడంలో కీలకపాత్ర పోషించారని తెలిపారు. జిల్లాలో ఎస్సీ,ఎస్టీల దాడులు నియంత్రణ, హత్యలు, ఆత్యాచారాలు, అంటరానితనంను నిర్మూలనకు ప్రత్యేక చొరవ చూపాలని ఎస్పీని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మీనుగ కుళ్ళయప్ప, ఓబులపతి, రాము , పెద్దలయ్య , బాల నారాయణ , మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## జగన్ ఓటమిని జీర్ణించుకోలేక వ్యక్తి మృతి



హిందూపురం మేజర్ న్యూస్: ఇటీవల జరిగిన ఎన్నికల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఘోర పరాజయం చెందిందని ఓ వ్యక్తి మృతి చెందాడు. హిందూపురం రూరల్ మండల పరిధిలోని చలివెం దల గ్రామంలో బోయ కులానికి చెందిన వైసీపీ అభిమాని ఈ.ఉమేష్ (36) ఎన్నికలలో వైసిపి ఘోరంగా ఓటమి పాలు అవడం జీర్ణిచు కోలేక ఆహరం వదిలి ఆనార్యోగం తో మృతి చెందాడు. మృతిడి భార్య ఈ.వాణి కీ ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు.

## ఘనంగా శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ఠ



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రానికి సమీపంలో ఎం.కొత్తపల్లి బండపై వెలసిన శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామివారి ఆలయం ఆవరణలో ఆదివారం హెడ్ కానిస్టేబుల్ గౌడ్ సహకారంతో జ్యేష్ఠ మాస దశమి శుభ ఘడియల్లో కాలజ్ఞాని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, గోవిందమ్మ పుణ్య దంపతుల విగ్రహ ప్రతిష్ట పురోహితులు పంచరత్న సురేష్ శర్మ వేద మంత్రాలతో ఘనంగా నిర్వహించి నట్లు ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయు డు తెలిపారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి విచ్చేసిన భక్తాదులకు తీర్థ ప్రసాదాలు అందజేయగా విజ్ఞాన్ స్కూల్ కరస్పాండెంట్ ఫకృద్ధీన్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయసేవకులు సీసీ కెమెరా శంకర, ఆనంద్, ఎస్బిఐ శీనా, గణేష్, బంగారు దుకాణం శంకరాచారి, స్టీల్ షాప్ శేఖర్మ,పూజారి రమణ, సందీప్, ట్రాన్స్ కో రవి, మల్లెల రమేష్ తదితరులు పాల్గొ న్నారు.

# విలీనంతో ఆర్టీసీ ఉద్యోగుల నష్టాలను భర్తీ చేయాలి

## – ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఆర్టీసీ ఉద్యోగులు విలీనం అనంతరం కోల్పోయిన సౌకర్యాలు, నష్టాలను భర్తీ చేసేలా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏపిపిటిడి(ఆర్టీసి) ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు, ఏపిజెఏసి అమరావతి స్టేట్ సెక్రటరీ జెనరల్ పలిశెట్టి దామోదరరావు విజ్ఞప్తి చేసారు. ఆదివారం నగరం లోని ఏపిపిటిడి(ఆర్టీసి) ఎంప్లాయీస్ యూనియన్ అనంతపురం జిల్లా కమిటీ ఆద్వర్యంలో స్థానిక వి.కె.భవన్‌లో జిల్లా అధ్యక్షులు మల్లికార్జున అధ్యక్షతన జిల్లా కార్యదర్శి పి.యస్.ఖాన్ ఆధ్వర్యంలో జిల్లా స్దాయి విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిధిగా రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు,ప్రధానకార్యదర్శి జి.వి.నరసయ్య వైయస్ఆర్ ఎంప్లాయుస్ అసోషియేషన్ అనంతపురం జిల్లా అధ్యక్షులు ఆర్.బాస్కర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సి.గోపాలు, అనంతపురం డిపో అధ్యక్షులు వెంకటేశ్వర్లు, కార్యదర్శి బి.సోమశేఖర్ రెడ్డి,సిసియస్ డెలిగేట్ మాదవయ్య,జోనల్ వర్కింగు ప్రెసిండెంటు ఆర్. విశ్వనాధ్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్న ఏడు డిపోలనుండి 90 మంది వైయస్ఆర్ యూనియన్ సభ్యులు ఎంప్లాయుస్ యూనియన్ సభ్యత్వాలు స్వీకరించి చేరారు. దామోదరరావు మాట్లాడుతూ అందరు కలసికట్టుగా పనిచేసి జిల్లాలో ఎంప్లాయీస్ యూనియన్‌ను బలమైన శక్తిగా తయారు చేయాలని



కోరారు. కొత్త ప్రభుత్వం ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీని విజయవంతం చేస్తామని, అయితే ఇప్పుడున్న అరకొర బస్సులతో సాధ్యపడదని, కొత్త బస్సులు కొనుగోలు చేయవలసిన అవసరం ఉందని తెలిపారు.గత ప్రభుత్వం ఆర్టీసీ సంస్థను ఉద్యోగుల డిమాండ్ పై ప్రభుత్వంలో విలీనం చేసినా కూడా అభివృద్ది చర్యలు పై దృష్టి పెట్టలేదని ప్రధాన పట్టణాలలో, నగరాలలోని ఆర్టీసి ఆస్తులపై పెద్దలు దృష్టిపెట్టారని, విలీనం అనంతరం ఒక్క కారుణ్య నియామకాలు తప్ప ప్రత్యక్ష నియామకాల ద్వారా ఒక్కఉద్యోగం కూడా ఇవ్వలేదన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వి.నరసయ్య మాట్లాడుతూ యం.డి ద్వారక తిరుమలరావును ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బ్రహ్మానందరెడ్డిని కలసి ఉద్యోగులకు రావలసిన 2017 పి.ఆర్.సి అరియర్స్ కాంట్రాక్టు ఉద్యోగులకు కూడా పూర్తిగా చెల్లింపులు జరపాలని కోరామన్నారు. నిలుపుదల చేసిన గ్రేడ్ పే తిరిగి చెల్లించాలని రిటైర్ అయిన ఉద్యోగులకు ఉన్న రిటైర్డ్ ఎంప్లాయీస్ మెడికల్ స్కీమ్ ను ఇప్పుడు రిటైర్డ్ అవుతున్నవారికి కూడా వర్తింప జేయాలని కోరగా ఈసమస్యలు పరిష్కారాని సానుకులంగా స్పందించారని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి సి.నబీరసూల్ జోనల్ అధ్యక్ష, కార్యదర్శులు కె.కె. కుమార్,యన్. రాజశేఖర్ ,ఏపిజేఏసి అమరావతి జిల్లా చైర్మన్ ఆర్.యన్.దివాకర్,ఏఐటియుసి రాష్ట్రకార్యదర్శి రాజారెడ్డి,జిల్లా కార్యదర్శి రాజేష్ గౌడ్,ఆర్టీసి ఇ.యు జోనల్ నాయకులు కె.కొండయ్య, జిల్లా నాయకులు ఓబుళరత్నం, కె.కల్లప్ప, వర్కింగ్ ప్రెసిడెంట్, రామాంజినేయులు, సత్యసాయిజిల్లా కార్యదర్శి జి.వై.పి.రావు,జిల్లాలోని ఏడు డిపోల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### వెంకటాద్రిపల్లిలో

# సినిమా షూటింగ్ సందడి..

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వెంకటాద్రి పల్లి గ్రామంలో హిట్ మ్యాన్ అండ్ ప్రో మోష్ ప్రొడక్షన్స్ సినిమా యూనిట్ వారు ఆదివారం రైతు ఇంట్లో మరియు



పురవీధుల్లో సినిమా షూటింగ్ చేశారు. ప్రముఖ దర్శకుడు దేవాకట్ట దర్శకత్వంలో ఇంద్రప్రస్థా పేరుతో నిర్మిస్తున్న సినిమాలో ప్రముఖ నటులు ఆది పినిశెట్టి ,చైతన్య కృష్ణ హీరోలుగా నటిస్తున్నారు ఇందులో భాగంగా సినిమా ముఖ్య కథాంశం 1970, 1980 సంవత్సరాలలో జరిగిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కిస్తున్నామని తెలిపారు ఈనెల 20 తేదీ వరకు ఆమిద్యాల, తగ్గుపర్తి వెంకటాద్రిపల్లిలో సినిమా షూటింగ్ జరుపుకోనున్నదని చిత్ర యూనిట్ సభ్యులు తెలిపారు షూటింగ్ ను చూసేందుకు పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి షూటింగ్ తిలకించారు ఈ కార్యక్రమంలో చిత్రం యూనిట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దగ్గుపాటికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మార్పీఎస్ నాయకులు..

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము అర్బన్ ఎమ్మెల్యేగా భారీ విజయం సాధించిన దగ్గుపాటి వెంకటప్రసాద్‌ను ఆదివారం నగరం లోని ఆయన నివాసంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చాలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేను కలసిన వారిలో ఎమ్మార్పీఎస్ యువసేన జిల్లా అధ్యక్షులు బాణాసీ శీనా, ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బండారు చంద్ర, మాదిగ ఉద్యోగుల సమైక్య నాయకులు బండారు సాయి,మల్లికార్జున, నాగిరెడ్డి,తదితరులు ఉన్నారు.



## ఎమ్మెల్యే పరిటాల సునీతను కలిసిన ఏపీ ఫార్మ జేఏసీ జిల్లా అధ్యక్షుడు అశ్వర్ధ రెడ్డి



అనంతపురం, మేజర్ న్యూస్ :రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పరిటాల సునీతను ఏపీ ఫార్మ జేఏసీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అశ్వర్ధ రెడ్డి మరియు అనంత జనశక్తి దినపత్రిక ఎడిటర్ చైర్మన్ శంకర గల్లు వెంకటేశులు ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పుష్పగుచ్చం అంద జేశారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్

## – నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగని అనంతపురం నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం పేర్కొన్నారు. కుల మతాలకు అతీతంగా బక్రీద్ పండుగను మతసామరస్యంతో నిర్వహించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. బక్రీద్ పండుగ సందర్భంగా నగరంలోని మసీదు ఈద్గా ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ పండుగ త్యాగనిరతికి ప్రతీక అని కొనియాడారు. పండుగ సందర్భంగా కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ అత్యంత వైభవంగా పండుగను జరుపుకోవాలని పిలుపునిచ్చారు. కుర్బానీ అందించేవారు తప్పనిసరిగా పరిశుభ్రతను పాటించాలని పిలుపునిచ్చారు. తమ ఇంటితోపాటు పరిసరా లను పరిశుభ్రంగా ఉంచి తోటి వారికి సహకరించాలని పిలుపు నిచ్చారు. బక్రీద్ పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగను అత్యంత వైభవంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు.




జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116



విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
పెనుకొండ ఇన్‌చార్జ్, పెనుకొండ టౌన్,
పెనుకొండ రూరల్, పరిగి


### ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

## స్వాగత కార్యక్రమానికి తరలిరండి

### – ఎమ్మెల్యే బండారు శ్రావణి

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆర్థికశాఖా మంత్రిగా బాధ్యతలు చేపట్టి పయ్యావుల కేశవ్ తొలిసారి జిల్లాకు విచ్చేయుచున్న సందర్భంగా సింగనమల నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు సోమవారం ఉదయం కల్లూరు గ్రామం దగ్గర ఉదయం 9.30 గంటలకు పెద్ద ఎత్తునహాజరై విజయవంతం చేయాలని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



## ఎమ్మెల్యే బండారు శ్రావణికి శుభాకాంక్షలు తెలిపిన యువసేన జిల్లా అధ్యక్షులు

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : శింగనమల నియోజకవర్గ నుండి ఎమ్మెల్యేగా ఎన్నికైన బండారు శ్రావణిని ఆదివారం నగరంలోని ఆమె నివాసంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంస్థ యువసేన జిల్లా అధ్యక్షులు బాణాసి శీనా మర్యాదపూర్వకంగా కలిశారు.





### మున్సిపల్ అధికారులు

# మా ఇళ్లు ఖాళీ చేసి వెళ్లిపొమ్మంటున్నారు

## – మీరే రక్షించాలి.. ఎమ్మెల్యే దగ్గుపాటికి బాధితుల మొర

## – అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానన్న దగ్గుపాటి

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : మున్సిపల్ అధికారులు మా ఇళ్లు ఖాళీ చేయాలంటూ నోటీసులు ఇచ్చారని.. మీరే కాపాడాలంటూ ఎమ్మెల్యే దగ్గుపాటితో బాధితులు మొరపెట్టుకున్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గ కార్యాలయంలో బాధితులు ఎమ్మెల్యే దగ్గుపాటిని కలిశారు. నడిమి వంక పరిసర ప్రాంతాల్లో ఉన్న 39, 40, 41, 42, 47, 49 డివిజన్లకు చెందిన పలువురికి ఇల్లు ఖాళీ చేయాలంటూ మున్సిపల్ అధికారులు నోటీసులు జారీ చేశారు. మీరు అనధికారికంగా ఇల్లు నిర్మించుకున్నారని... నోటీసుల్లో పేర్కొన్నారు. దీంతో తీవ్ర ఆవేదనతో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ను వారికి కలిసి తమ సమస్యను మొరపెట్టుకున్నారు. 50 ఏళ్ల క్రితం తమకు ఇక్కడ ఇంటి పట్టాలు ఇచ్చారని.. ఇక్కడ అన్ని వసతులు కల్పిస్తామని గతంలో టిడిపి ప్రభుత్వం కూడా హామీ ఇచ్చిందని వారు దగ్గుపాటి దృష్టికి తీసుకెళ్లారు. వారి సమస్య మొత్తం విన్న దగ్గుపాటి వెంటనే మున్సిపల్ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం అయ్యే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. ఇందులో ఏవి పట్టాలు.. ఏవి ఆక్రమణలన్నది పరిశీలించాలని మున్సిపల్ అధికారులకు దగ్గుపాటి సూచించారు. పేదవారికి అన్యాయం జరగకుండా సత్వరమే పరిష్కారం చూపిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.